# Fifth Round of India-Azerbaijan Foreign Office Consultations (November 28, 2022)

November 29, 2022

# భారత్-అజర్‌బైజాన్ అయిదో విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు (నవంబర్ 28, 2022)

నవంబర్ 29, 2022

భారత్-అజర్‌బైజాన్ అయిదో విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు, 2022 నవంబర్ 28న న్యూఢిల్లీలో జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి సెక్రటరీ (పశ్చిమ) శ్రీ సంజయ్ వర్మ సారథ్యం వహించారు. అజర్‌బైజాన్ ప్రతినిధి బృందానికి అజర్‌బైజాన్ డిప్యూటీ విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ ఎల్నూర్ మమదోవ్ నేతృత్వం వహించారు. 4వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు 2016 జూలైలో బాకులో జరిగాయి.

భారత్ మరియు అజర్‌బైజాన్ మధ్య రాజకీయ, వాణిజ్యం మరియు ఆర్థిక, దౌత్యపరమైన, మరియు విద్యా సంబంధ అంశాలతో సహా దౌత్య సంబంధాలన్నింటినీ ఇరు పక్షాలు సమీక్షించాయి. ప్రాంతీయ అంశాలు అలాగే ఐక్యరాజ్యసమితి (యూఎన్) ఇంకా ఇతర బహుళపక్ష సంస్థల్లో సహకారంపై కూడా ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి.

భారత్ మరియు అజర్‌బైజాన్ తమ దౌత్య సంబంధాలకు ఈ ఏడాది 30వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. 1991లో అజర్‌బైజాన్ స్వాతంత్ర్యాన్ని గుర్తించిన మొట్టమొదటి దేశాల్లో భారత్ కూడా ఒకటి.

విభిన్న రంగాల్లో, ముఖ్యంగా వాణిజ్యం, వ్యాపారం మరియు ఇంధన రంగంలో సహకారాన్ని ఇరు దేశాలు విజయవంతంగా వైవిధ్యభరితంగా మార్చుకున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్యం అనేక రెట్లు పెరిగింది, ఇప్పుడిది (2022 జనవరి-సెప్టెంబర్ మధ్య) సుమారు 1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. భారత్‌కు ముఖ్యమైన క్రూడాయిల్ సరఫరా దేశంగా అజర్‌బైజాన్ నిలుస్తోంది. అజర్‌బైజాన్ హైడ్రోకార్బన్ రంగంలో ఓఎన్‌జీసీ విదేశ్ కంపెనీకి గణనీయమైన స్థాయిలో వాటాలు ఉన్నాయి.

దాదాపు 1,400 మంది భారతీయులు అజర్‌బైజాన్‌లో నివసిస్తున్నారు. అజర్‌బైజాన్‌ను సందర్శిస్తున్న భారతీయ పర్యాటకుల సంఖ్య కూడా అంతకంతకూ పెరుగుతోంది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 28, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.